# Official Spokesperson's response to media query on Pakistani law enacted to bring into effect the judgement of the International Court of Justice (ICJ) in the Kulbhushan Jadhav case

November 18, 2021

# కులభూషణ్ జాదవ్ కేసులో అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) ఇచ్చిన తీర్పును అమల్లోకి తీసుకొచ్చేందుకు పాకిస్థాన్ చేసిన చట్టంపై మీడియా ప్రశ్నకు అధికార ప్రతినిధి స్పందన

నవంబర్ 18, 2021

**కులభూషణ్ జాదవ్ కేసులో అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీఏ) ఇచ్చిన తీర్పును అమల్లోకి తీసుకొచ్చేందుకు పాకిస్థాన్ చేసిన చట్టంపై మీడియా ప్రశ్నకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:**

“కులభూషణ్ జాదవ్ కేసులో అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) ఇచ్చిన తీర్పును అమల్లోకి తీసుకొచ్చేందుకు, పాకిస్థాన్ గతంలో రూపొందించిన ఆర్డినెన్స్ ను చట్టంగా చేసినట్లు వార్తలు మా దృష్టికి వచ్చాయి.

నిజానికి ఇంతకు మించి ఏమీ కాలేదు. గతంలో చెప్పినట్లుగానే, అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) తీర్పులో ఆదేశించిన విధంగా శ్రీ జాదవ్ కేసు విషయంలో సమర్థవంతమైన సమీక్ష ఇంకా పున:పరిశీలన కోసం సంబంధిత ఆర్డినెన్స్ ఒక యంత్రాంగాన్ని రూపొందించ లేదు.

తాజా చట్టం అనేది కేవలం గత ఆర్డినెన్స్‌లోని లోపాలను మాత్రమే క్రోడీకరించింది.

శ్రీ జాదవ్‌కు ఎలాంటి అవరోధాలు ఇంకా అడ్డంకులు లేని దౌత్యపరమైన సదుపాయాలను పాకిస్థాన్ నిరాకరిస్తూనే ఉంది, అలాగే న్యాయమైన విచారణను నిర్వహించేలా తగిన వాతావారణాన్ని సృష్టించడంలో కూడా విఫలమైంది.

ఐసీజే తీర్పు యొక్క వాస్తవ ఉద్దేశానికి కట్టుబడి ఉండాలని భారత్ పదేపదే పాకిస్థాన్‌ను కోరింది.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 18, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.